# May - 2021



## పద్మశ్రీ మునిరత్నంనాయుడుకు భాష్పాంజలి

రేణిగుంట మే 8 ప్రభాతవార్త

రాస్‌వ్యవస్థాపకుడు దీనజనోద్ధారకుడు, విద్యాప్రదాత, నిష్కళంక సామాజికవేత్త పద్మశ్రీ గుత్తామునిరత్నంనాయుడు అకస్మిక మృతి పట్ల రేణిగుంట మండలం రాస్ కృషివిజ్ఞానకేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన జూమ్‌మీటింగ్‌లో పలుప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, రైతులు, ప్రముఖులు భాష్పాంజలి ఘటించారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించినవారిలో రాస్‌కృషివిజ్ఞానకేంద్రం హెడ్ సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, రాష్ట్రరైతుసంఘాల అధ్యక్షుడు మాగంటి గోపాల్‌రెడ్డి, కేవీకే శాస్త్రీయ సలహామండలి సభ్యులు నాగేశ్వర్‌రావు, చిట్టిబాబునాయుడు, పురుషోత్తంనాయుడు, ఆదర్శరైతులు అయ్యప్పనాయుడు, రమేష్, వెంకటేష్, విశ్వప్రకాష్ నాయుడు, మాధవి, కేవీకేశాస్త్రవేత్తలు, సిబ్బంది, జిల్లాలోని పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరంతా రాస్ కృషి విజ్ఞానకేంద్ర అభివృద్ధి మునిరత్నం నాయుడు చేసిన సేవలను కొనియాడుతూ కృషివిజ్ఞానకేంద్రానికి అవార్డులు రావడానికి ఆయనచేసిన కృషిని స్మరించుకున్నారు.



మహేంద్ర కంపెనీద్వారా సమ్మాన్ అవార్డు అందుకుంటున్న దివంగత మునిరత్నం



## రాస్ మునిరత్నం
# కన్నుమూత

- కొన్నేళ్లుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న పెద్దాయన
- చెన్నై అపోలోలో చికిత్స పొందుతూ మృతి
- రాష్ట్రీయ సేవా సంస్థ ద్వారా ఎందరికో ఉపాధి కల్పించిన సేవాతత్పరుడు




రాష్ట్రీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు గుత్తా మునిరత్నం గురువారం కన్నుమూశారు. ఊపిరితిత్తుల సమస్యతో చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

## రాస్ శాస్త్రవేత్తకు జీవవైవిధ్య సంరక్షణ అవార్డు

**రేణిగుంట మే 22 (ప్రభ న్యూస్):** రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ చైతన్య పురం వద్దగల రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత పద్మజ కు అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవ వైవిధ్యం సంరక్షణ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి సభ్య కార్యదర్శి నళినీ మోహన్ ఇవ్వడం జరిగిందని కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ సైంటిస్ట్, హెడ్ తెలిపారు. ఆమె జీవ వైవిధ్య పరిరక్షణ, జీవ వనరులు యాజమాన్య పద్ధతులు విధానాలు సాంప్రదాయ విజ్ఞానం కొరకు కెవికే ద్వారా ఆమె నిర్వహిస్తున్న ఔషధ మొక్కల ప్రాముఖ్యత సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు మరియు అజోల్లా పెంపకం పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు తగిన సమయానికి సలహాలు సూచనలు అందజేస్తున్న కృషికి వారు ఇవ్వటం జరిగిందనీ జీవ వైవిధ్య మండలి సభ్య కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి చైర్మన్ జీవ వైవిధ్య మండలి, డాక్టర్.కె రాఘవరెడ్డి విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ శాస్త్రి విశ్రాంత ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.


శాస్త్రవేత్త పద్మజ

Sun, 23 May 2021
https://epaper.prabhanews.com/